ప్రజాశక్తి

శుక్రవారం 27 జనవరి 2023

జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవవందం చేస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్

పుట్టపర్తిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న రైతుసంఘాల నాయకులు

రైతాంగాన్ని దగా చేసిన మోడీ

బైక్‌ర్యాలీలో రైతుసంఘాల సమన్వయ సమితి నాయకులు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఢిల్లీ రైతాంగ ఉద్యమానికి ఇచ్చిన హామీలను ప్రధాని నరేంద్ర మోడీ విస్మరించి రైతాంగాన్ని దగా చేశారని రైతుసంఘాల సమన్వయ సమితి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు బిజెపి చేసిన మోసాన్ని నిరసిస్తూ రైతుసంఘాల ఆధ్వర్యంలో గురువారం ఉదయం మామిళ్లకుంట క్రాస్ నుంచి పుట్టపర్తిలోని గణేష్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష రైతు సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంగాలపల్లి పెద్దన్న, బడా సుబ్బిరెడ్డి, కాటమయ్య, జెవి.రమణ తదితరులు మాట్లాడారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా మోడీ ప్రభుత్వం రాతపూర్వక ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరించిందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి అన్ని పంటలకూ మద్దతు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరలు రైతులకు అందేలా మద్దతు ధరల గ్యారెంటీ చట్టం వెంటనే తేవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరలకు చట్టబద్దత లేక రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంటల మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించకపోవడంతో జిల్లాలో రైతులు పంటలకు పెట్టుబడులు కూడా రాక సాగు గణనీయంగా తగ్గిందన్నారు. దేశవ్యాప్తంగా రైతులు వ్యవసాయ నష్టాలతో అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీలకు రుణమాఫీ చేస్తున్న మోడీ ప్రభుత్వం రైతుల పంట రుణాలు ఎందుకు మాఫీ చేయడం లేదని ప్రశ్నించారు. కేరళ తరహాలో రైతు రుణ విమోచన చట్టం తీసుకువచ్చి రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని కోరారు. కేంద్ర విద్యుత్ సవరణ-2020 బిల్లును రద్దు చేయాలని, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగింపు ఆపాలన్నారు. సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో అమరులైన రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. రైతులపై బరాయించిన అక్రమ కేసులు రద్దు చేయాలన్నారు. కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులు ఇచ్చి బ్యాంకు రుణాలు పంట నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. జిల్లాలో రైతుల పంటలను రైతు భరోసా కేంద్రాల్లో కొనుగోలులో చేయాలన్నారు ఈ సమస్యలపై కేంద్రం స్పందించకుంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘాల నాయకులు సోము కుమార్, నర్సాగౌడ, సిఆర్.రెడ్డి, శ్రీరాములు, శంకర్ రెడ్డి. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్.వెంకటేష్, లక్ష్మీనారాయణ, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు కదిరప్ప, పైపల్లి గంగాధర్, పెడవల్లి బాబా, గౌస్ లాజం పాల్గొన్నారు.

జిల్లా సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ప్రజలతో కలిసి అధికారులు, ప్రజాప్రతినిధులందరూ సమిష్టగా పని చేయనున్నట్లు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ పి.బసంత్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వాడవాడలా మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. పుట్టపర్తి పట్టణం వద్దనున్న పరేడ్ గ్రౌండ్ (శిరసాని హిల్స్)లో జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా ప్రగతి, అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల అమలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. కలెక్టర్‌తో పాటు ఎస్పీ రాహుల్‌దేవ్‌సింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, అన్ని శాఖల ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవాల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

జిల్లా సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం

- ◆ కలెక్టర్ బసంత్‌కుమార్
- ◆ పోలీస్‌పరేడ్‌లో జాతీయ పతాకావిష్కరణ
- ◆ ఆకట్టుకున్న శకటాలు ◆ ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు
- ◆ జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

నవ్యాంధ్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో చేపడుతున్న అభివద్ధి పనులను సద్వినియోగం చేసుకుంటూ శ్రీసత్యసాయి జిల్లా ముందడుగు వేస్తోందని కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. గతేడాది జూన్ నుంచి డిసెంబర్ వరకు సాధారణ వర్షపాతం కన్నా 49.7 శాతం అధిక వర్షాలు కురిశాయన్నారు. దీంతో భూగర్భ జలాలు పెరిగాయన్నారు. వైఎస్సార్ రైతు భరోసా కింద ఏటా 13,500 రూపాయలు రెండు విడతలుగా 308.18 కోట్ల రూపాయలు 2.70 కుటుంబాలకు అందించామన్నారు. ఈ క్రాప్ ద్వారా జిల్లాలో పంటల వివరాలు ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నామన్నారు. 2021-22లో పంట నష్టం పోయిన రైతులకు 14.71 కోట్లు పంట నష్టపరిహారం అందించామన్నారు. వైఎస్సార్ యంత్ర సేవా పథకం కింద అర్జెంట్ 1082 గ్రూపులకు 5.30 కోట్లు సబ్సిడీ విడుదల, సున్నా వడ్డీ పంట రుణాలు 25.43 కోట్లు 1.31 లక్షల మందికి విడుదల చేశామన్నారు. నవరత్నాల కింద పేదలందరికీ ఇళ్లు కింద 171 లేఅవుట్‌లలో 32,104 ప్లాట్లకు 118.68 కోట్లు మౌలిక సదుపాయాలకు మంజూరు అయ్యాయని చెప్పారు. పాల ఉత్పత్తికి జలకల ద్వారా రైతులకు ఉచిత బోర్లు మంజూరు చేశామన్నారు. 2.66 లక్షల మంది పింఛన్ లబ్ధిదారులకు 67.65 కోట్లు మంజూరు చేశామన్నారు. జగనన్న తోడు మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. నాడు-నేడు పథకం విద్యాభివద్ధి జగనన్న దీవెన, వైఎస్సార్ భూ రీసర్వే, భూ రక్ష తదితర పథకాలన్నీ అమలవుతున్నాయని అన్నారు. జపాన్ బ్యాంకు నిధులతో చేపట్టిన కుముద్వతి, అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. గ్రామ వార్డు సచివాలయుల ద్వారా ప్రభుత్వ పాలన ప్రజలకు ముంగిట తీసుకెళుతున్నామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతు భరోసా హెల్త్ క్లీనిక్ తదితర ప్రాధాన్యత భవనాలను నిర్మిస్తున్నామన్నారు. స్పందన, గడపగడప కార్యక్రమాల్లో వచ్చిన వినతలు 90 శాతం పరిష్కారం అవుతున్నాయన్నారు. ఈ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అందరి సహకారంతో ముందుకెళ్లనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇక్బాల్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్, ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్, పెనుగొండ సబ్ కలెక్టర్ కార్తీక్, అగ్రి అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, డిఆర్‌ఒ కొండయ్య, ఆర్డీవో భాగ్యరేఖ, అదనపు ఎస్పీ రామకష్ణ ప్రసాద్‌తో పాటు జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు

ఆకట్టుకున్న శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్

గణతంత్ర వేడుకల సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై శకటాలను ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ప్రదర్శించారు. అనంతరం జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల డివిజన్, మండల అధికారులు, సిబ్బందికి కలెక్టర్ పి.బసంత్ కుమార్ ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందు పోలీస్ జాగిలాలతో చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి.

ప్రభుత్వానికి నూకలు చెల్లాయి..

నియంత పాలనకు ముగింపు పలుకుదాం - 'యువగళం' యువత భవిష్యత్తుకు పునాది - హిందూపురం పర్యటనలో నందమూరి బాలకృష్ణ

ప్రజాశక్తి-హిందూపురం

జగన్ నియంత పాలనకు నూకలు చెల్లాయని, రానున్న రోజుల్లో చమరగీతం పాడాల్సిన అవసరం ఆసన్నమైందని ఎమ్మెల్యే, సినీనటుడు నందమూరి బాలకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని సరస్వతి విద్యామందిరంలో హెరిటెజ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంప్యూటర్లు, ఇతర సామగ్రి పంపిణీ చేశారు. అనంతరం లేపాక్షి-గలిబిపల్లికి వెళ్లే రహదారి నిర్మాణానికి భూమిపూజ చేశారు. సాయంత్రం చిన్నమార్కెట్‌లో ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి యువనేత నారా లోకేష్ చేపట్టబోతున్న 'యువగళం' పాదయాత్రకు అనుసంధానంగా చాలా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. యువగళం యువత భవిష్యత్తుకు పునాది వేస్తుందన్నారు. యువతలో వచ్చిన స్పందన చూసిన వైసిపి ప్రభుత్వం లోకేష్ పాదయాత్రకు షరతులతో కూడిన అనుమతులిచ్చిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మళ్లీ గాడిలో పడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా లోకేష్ పాదయాత్రను అడ్డుకోలేరన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. ఆ హక్కును సైతం హరించేందుకు వైసిపి ప్రభుత్వం జీవో-1ను తీసుకొచ్చిందన్నారు. ఈ నియంత పాలనకు వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ముగింపు పలుకుతారన్నారు. కాగా నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను లేపాక్షి ఉత్సవాలు మహానాడులాగా ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతకుముందు పట్టణంలోని ఎంజిఎం మైదానంలో జరిగిన టిడిపి పార్లమెంట్ ప్రదాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ కుమార్తె వివాహానికి బాలకృష్ణ, భార్య వసుంధర, సినీనటుడు తారక్ హాజరై వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రమేష్‌కుమార్, నాగరాజు, అంజినప్ప, అమర్నాథ్, హిదాయతుల్లా, రాము, వేవినహళ్లి ఆనంద్‌కుమార్, కౌన్సిలర్ రాఘవేంద్ర, దుర్గా నవీన్‌తోపాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సరస్వతి విద్యామందిరానికి కంప్యూటర్లు అందజేస్తున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

నాణ్యమైన విద్యుత్ అందించేందుకు

కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-బత్తలపల్లి

వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చే క్రమంలో భాగంగానే రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కొత్త సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని అప్పరాచెరువులో రూ.2.2కోట్లతో ఏర్పాటు చేయనున్న నూతన సబ్‌స్టేషన్లకు ఎస్‌ఇ సురేంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన, కోతలు లేని కరెంటును అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ముఖ్యంగా రైతాంగ అభివృద్ధికి సిఎం జగన్ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే ఆర్‌బికెలను ఏర్పాటు చేసి రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించారన్నారు. అంతేగాకుండా వ్యవసాయంలో అనుసరించాల్సిన పద్ధతులను వివరించేందుకు ఆర్‌బికేల్లో వ్యవసాయ సహాయకులను నియమించారన్నారు. అలాగే సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థలాన్ని ఉచితంగా అందించిన దాతలు వెంకటరంగారెడ్డి, ఉపేంద్రరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రాజెక్టర్ శివప్రసాద్‌రెడ్డి, ఇఇ దేవి రమేష్, ఇఇ కన్‌స్ట్రక్షన్స్ మోహన్‌కుమార్, ఎపి కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, ఎంపిపి గుర్రం వనజ, సర్పంచు శారదమ్మ, జెడ్పిటిసి కోటి సుధ, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి. ఎంపిటిసి బగ్గిరి త్రివేణి, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, కమతం ఈశ్వరయ్య, జయరామిరెడ్డి, బండి వీరానారప్ప, బండి నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యంతో చదవండి.. భవిష్యత్తుమీదే.. : సిఐ

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వన్‌టౌన్ సీఐ సుబ్రమణ్యం

ధర్మవరం టౌన్ : ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదివితే భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకోగలరని వన్‌టౌన్ సీఐ సుబ్రమణ్యం తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శైలజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. కావున ప్రతి విద్యార్థి ప్రణాళికతో చదివి భవిష్యత్తులో రాణించాలన్నారు. అనంతరం వ్యాసరచన, క్రీడాపోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు పిట్టా వెంకటస్వామి, అధ్యకుడు చందా నాగరాజు, కార్యదర్శి గూడూరు మోహన్: కోశాధికారి గూడూరు రాజగోపాల్, సభ్యులు పల్లెం వేణుగోపాల్, ఉట్టి శివప్రసాద్, సాగా సురేష్, పిఇటి నాగేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎడ్లబండ్ల పోటీలు

కదిరి టౌన్ : కదిరి రూరల్ మండలం పట్నం గ్రామ పంచాయతీలో ఉత్సాహంగా ఎడ్ల బండి పోటీలు సాగాయి . పట్నం మాజీ సర్పంచి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఎద్దుల బండ్ల పరుగుపందేన్నిఎమ్మెల్యే సిద్ధారెడ్డి, ఆ పార్టీ సిఇసి సభ్యులు పూల శ్రీనివాస్ రెడ్డి జెండా ఊపి పారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఏటా జనవరి మాసంలో సుధీర్ ఆధ్వర్యంలో ఎద్దుల బండిని పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన ప్రతి రైతు కు అభినందనలు తెలిపారు. ఈ పోటీలకు అయ్యే మొత్తం ఖర్చును పూల శ్రీనివాసరెడ్డి అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నిర్వాహులకు 80వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్ నాయక్, ఎంపీటీసీ కుమార్ రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్లు ప్రభాకర్, అంజి, వీరాంజనేయులు, రామ్మోహన్ రెడ్డి, అనిల్, లక్ష్మీనారాయణ రెడ్డి, హనుమంత్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రను ఎవరూ ఆపలేరు..

విజయవంతం కోసం టిడిపి పూజలు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టనున్న యువగళం పాదయాత్రను ఎవరూ ఆపలేరని టిడిపి నాయకులు అన్నారు. లోకేష్ పాదయాత్రను విజయవంతం కావాలని కోరుతూ గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ముస్లిములు, పీఆర్ సర్కిల్‌లోని పాండురంగ స్వామి ఆలయంలో టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా జరుగుతున్న విధ్వంసకరమైన, అరాచక పాలనలకు చరమగీతం పాడేందుకు లోకేష్ పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. కాగా లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురుషోత్తంగౌడ్, పరిశే సుధాకర్ అంబటి సనత్, గంగారపు రవి, ఓంకార్, పల్లపు రవీంద్ర, గోసల శ్రీరాములు, కేతినేని రాజ, చీమల రామాంజి, చీమలనాగరాజు సూరీడు, హోటల్ మారుతీస్వామి, చిత్రా రామ్మోహన్, బిల్లే శీన, సంగాల బాలు, తాగట అనిల్, గడం సూరి, శంకర, తోట వాసుదేవ, చిలిమి శివరాం, ట్రైలర్ కుళ్లాయప్ప, ఆద్రా మహేష్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగూర్‌హుస్సేన్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు అత్తర్ రహీంబాషా, తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాహెబ్బీ, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ముతుకూరు బీబీ, మైనార్టీలు రాళ్లపల్లి షరీఫ్, పఠానా బాబూఖాన్, రహిమాన్, షామీర్, మున్నీ, అకిలామాబు, బాబావలి, షెక్షావలి, రావులచెరువు కుళాయప్ప, ఇమ్రాన్, బాబాఫకర్దీన్, షపీవుల్లా, ఇమాములు,ఉస్మాన్లు పాల్గొన్నారు.

కనగానపల్లి : టిడిపి యువనాయకుడు నారాలోకేష్ నేటి నుంచి చేపట్టనున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ తెలుగు యువత నాయకులు బట్టా సురేష్‌చౌదరి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ఆంజనేయ స్వామి, శివాలయం ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు నారా లోకేష్ పాదయాత్ర చేపట్టాలని చూస్తే ప్రభుత్వం లేనిపోని ఆంక్షలు విధించడం బాధాకరమన్నారు. వైసిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ చేపట్టిన పాదయాత్రకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంక్షలు పెట్టి ఉంటే పాదయాత్ర చేసేవారా.. అని ప్రశ్నించారు. ఈకార్యక్రమములో టీడీపీ నాయకులుబిల్లే భాస్కర్, ములుగురు సంజీవు,అంకె వన్నూరు రామాంజి,శివ, శ్యామ్, సత్తి, మహేష్, గిరి, జయప్ప, కొండ, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవం రోజు

విచ్చలవిడిగా కల్తీకల్లు అమ్మకాలు

ప్రజాశక్తి-పరిగి

గణతంత్ర దినోత్సవం రోజు కల్తీకల్లు అమ్మకాలు విచ్చలవిడిగా నిర్వహించడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఈ కల్లు తాగడం వల్ల పలువురు యువకులు మతిస్థిమితం కోల్పోయి అనారోగ్యాల పాలై ఆస్పత్రిలో చేరిన సంఘటన చోటు చేసుకుంది. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గణతంత్ర దినోత్సవం రోజు కల్తీకల్లు అమ్మకాలు నిర్వహించడం సభ్య సమాజం సిగ్గుపడేలా ఉందని సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు ఆ గ్రహం వ్యక్తం చేశారు. మండలంలో ఎలాంటి అనుమతి లేకుండా దళిత కాలనీల వారినే టార్గెట్ చేసి అమ్మకాలు నిర్వహించి వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. శ్రీరంగరాజు పల్లి గ్రామంలో ఉన్న ఒక లైసెన్స్ గాను ఐదు కల్తీకల్లు దుకాణాలు నడుస్తున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు. పలుమార్లు ఇటువంటి ఘటనలపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం కన్పించలేదన్నారు. పైగా వీటిని ప్రోత్సహించడం సబబు కాదన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు పరిగి మండల వ్యాప్తంగా లైసెన్స్ లేకుండా కొనసాగుతున్న కల్లు దుకాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పరిగిలో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన కల్తీ కల్లు

ఆలయ నిర్మాణానికి విరాళం

నంబులు పూలకుంట : మండల పరిధిలోని గోపాలపురంలో నిర్మిస్తున్న మారెమ్మ దేవాలయ అభివృద్ధికి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ విరాలం అందజేశారు. ఈ మేరకు ఆయన ఆలయ కమిటీ సభ్యులకు గురువారం70 వేల రూపాయలు అందజేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

తనకల్లు : నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి నాయకులు కోరారు. ఈ మేరకు ఆపార్టీ స్థానిక నాయకులు సోపాళ్యం నాగభూషణ ఆధ్వర్యంలో నాయకులు మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ వద్ద ఉన్న శివాలయం లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వెంకటరమణ, నాయకులు చంద్ర, కిష్టప్ప, ఆంజనేయ రెడ్డి, ఓబులేసు, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు కోరారు. గురువారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం ప్రజలు, యువత, నిరుద్యోగులు, విద్యార్థులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాదయాత్ర లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు జగదీష్, పార్థ యాదవ్, సాయి కిరణ్ , హరీష్ హరికష్ణ, షబ్బీర్, బాబు, తారక్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు

గోరంట్ల : మండలంలోని గౌని వారి పల్లి సమీపాన ఉన్న బెస్ట్ యూనివర్సిటీలో నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్న క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి యూనివర్సిటీ చైర్మన్ భరత్ తులాల్ మీనా, ఛాన్సిలర్ రూప వాసుదేవ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా యూనివర్సిటీ చైర్మన్ భరత్ లాల్ మీనా, ఛాన్సిలర్ రూప వాసుదేవ మాట్లాడుతూ ఈ జిల్లాలో మొట్టమొదటిగా స్పోర్ట్స్ ఈవెంట్ ను బెస్ట్ యూనివర్సిటీ కళాశాలలో 68 జట్లతో నిర్వహించడం జరిగిందన్నారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు ఛాన్సిలర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

షీల్డ్‌ను అందజేస్తున్న దృశ్యం

రైతులను ఆదుకోండి

నల్లచెరువు : రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతుసంఘం జిల్లా నాయకులు బడాసుబ్బిరెడ్డి డిమాండ్ చేశారు. రైతుసమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలో గురువారం రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బడా సుబ్బారెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతులు పంటలు పండక తీవ్రంగా నష్టపోతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పరిస్థితిని పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరాములు, శివన్న, వివి రమణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జీవో ప్రతులు దహనం

కదిరి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం అసంబద్ధంగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 1 ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో జీవో ప్రతులను దహనం చేశారు. దగ్ధం చేశారు. కదిరి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజశేఖర్ బాబు, సిపిఐ కదిరప్ప ,కాంగ్రెస్ ఇందాదుల్లా ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి లియాకత్ అలీ, టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, సిపిఐ తాలూకా నాయకులు ఇమ్రాన్, పట్టణ సహాయ కార్యదర్శి మనోహర్, ఆదెన్న, నాయకులు గంగాధర్, నరసింహులు, ఎఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నర్సింహులు, సిపిఐ శీనా తదితరులు పాల్గొన్నారు.

సమర్థనం ట్రస్టుకు బియ్యం ప్యాకెట్లు వితరణ

చిలమత్తూరు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిఐటియు అనుబంధం ఆర్ఎంపిల సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొడికొండ చెక్‌పోస్టు వద్ద గల సమర్థనం ట్రస్ట్ ఫర్ డిజబుల్ సంస్థకు బియ్యం ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, ఆర్ఎంపిల సంఘం అధ్యక్ష కార్యదర్శులు శశిధర్ రాజు, గురుప్రసాద్, విశ్వనాథ్ రెడ్డి, ట్రస్ట్ మేనేజర్ వెంకటేశులు, సిఐటియు మండల కార్యదర్శి వెంకటేష్, అధ్యక్షులు లక్ష్మినారాయణ, ఆర్ఎంపిలు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

బియ్యం ప్యాకెట్లు అందజేస్తున్న నాయకులు

CHANGE OF NAME

I submit that Iam the **HDFC Policy of No.11514653** My name has been entered as a **P.Nagavalli** but my name has been entered as **M.Nagavalli W/o M.Raghavendra Sharma in the Aadhar No.629966308120** and Bank pass Book I sign with this name **M.Nagavalli** presently by and future.

ట్రాన్స్‌పోర్టు రంగంపై ఉక్కుపాదం

ప్రజాశక్తి -పెనుకొండ

ట్రాన్స్‌పోర్ట్ రంగంపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు పాదం మోపుతున్నాయని ట్రాన్స్‌పోర్ట్ రంగం జిల్లా అధ్యక్షులు గౌస్ లాజం విమర్శించారు. గురువారం పట్టణంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ కార్ల డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిఐ కరుణాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డ్రైవర్లు రోడ్డు నిబంధనలను తప్పక పాటించాలన్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గౌస్‌లాజం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్వయంకృషితో బ్రతుకుతున్న ప్రైవేట్ వాహనాల ఓనర్స్ అండ్ డ్రైవర్స్‌కు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరి, సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, సిఐటియు మండల నాయకులు తిప్పన్న, మహబూబ్‌బాషా, రెడ్డప్ప, శ్రీకష్ణదేవరాయ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ నాయకులు శోభన్ బాబు, పి రవి, లక్ష్మీప్రసాద్, రాజారెడ్డి ,హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న సిఐ, నాయకులు, కార్మికులు

రాజ్యాంగ విలువల పరిరక్షణతో దేశాభ్యుదయం

జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి

పుట్టపర్తి రూరల్: జాతీయతా భావం, ప్రాథమిక బాధ్యతలను పౌరులు తప్పని సరిగా పాటించాలని రాజ్యాంగ విలువల పరిరక్షణ దేశాభ్యుదయానికి దోహదం కలిగిస్తుందని పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ స్పష్టం చేశారు . గురువారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకునికోర్టు ప్రాంగణంలో ఉదయం న్యాయవాదులు కోర్టు సిబ్బంది సమక్షంలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు . ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ లో వాటి మూల సిద్ధాంతాలను జాతి పాటిస్తే మరింత ఉజ్వల స్థితికి చేరువవుతామని అన్నారు. ఈ కార్యక్రమం లో పుట్టపర్తి బార్ ప్రెసిడెంట్ గంగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అథావుర్ రహమాన్ , బార్ కౌన్సిల్ సభ్యులు లెక్కల యదుభూషన్, రాజేంద్రరెడ్డి, నాగేంద్ర, మాజీ అధ్యక్షులు నాగమేల్లేశ్వర రెడ్డి తో పాటు న్యాయవాదులు అమ్మినేని క్రిష్టప్ప, ఇందిర, నాగార్జున, మహేష్, భారతి రెడ్డి, నాగార్జున తో పాటు కోర్టు సూపరింటెండెంట్ బాలాజీ నాయక్ సిబ్బంది మారుతీ, లక్ష్మీరామ్ నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

సోమందేపల్లి : మండల పరిధిలోని పరమేశ్వర పురం సమీపంలోని 44వ జాతీయ రహదారి మీద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. దుర్గా నగర్ కు చెందిన తరుణ్ (22), గీతనగర్‌కు చెందిన శ్రీ సాయి (23) ద్విచక్ర వాహనం మీద పెనుకొండ వైపు వెళ తుండగా ఈచర్ వాహనం వారిని ఢీకొంది. ఈ ప్రమాదంలో తరుణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆసుపత్రి లో చికిత్స పొందుతూ సాయి మృతిచెందాడు. ఉన్నత విద్యను అభ్యసించి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండవలసిన సమయంలో ఈ సంఘటన చోటు చేసుకోవడంతో ఇరు కుటుంబాల్లో విషాదఛాయలు నెలకొన్నాయి. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యువకులు

కర్నాటక మద్యం స్వాధీనం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని పార్థసారధి నగర్‌లో అక్రమంగా కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వన్‌టౌన్ సీఐ సుబ్రమణ్యం తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న పార్థసారధినగర్‌లో కర్నాటక మద్యం అమ్ముతున్నట్టు అందిన సమాచారం మేరకు తనతోపాటు సిబ్బంది ఉమాశంకర్, రాజప్ప, నరసింహులు దాడి చేసి మద్యం విక్రయిస్తున్న బోయ లక్ష్మీనారాయణను అదుపులోకి తీసుకుని 11 కర్నాటక టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈమేరకు నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

లో వోల్టేజీ సమస్యపై రైతుల ధర్నా

ప్రజాశక్తి బుక్కపట్నం

మండల పరిధిలోని మారాల సబ్ స్టేషన్ పరిధిలోని రైతులు లో వోల్టేజ్ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మారాల సబ్ స్టేషన్ ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదలంకపల్లి, రామసాగరం, గోపాలపురం, శ్రీ కాయ కుంటపల్లి గ్రామాలకు చెందిన రైతులు మాట్లాడుతూ వ్యవసాయ బోర్లకు లో ఓల్టేజీ సమస్య తీవ్రతరం కావడంతో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయన్నారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం కన్పించలేదన్నారు. రాత్రిపూట విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుల సమస్యను పరిష్కరించాలని కోరారు.

పది ఫలితాలతోనే ఉజ్వల భవిష్యత్తు

సమావేశంలో మాట్లాడుతున్న పాంచజన్య శ్రీనివాసులు

ప్రజాశక్తి-హిందూపురం

పదవ తరగతి ఫలితాలతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని పాంచజన్య శ్రీనివాసులు పేర్కొన్నారు. వసంత పంచమిని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్స్ హై స్కూల్‌లో వసంత పంచమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతు ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన కోసం పట్టుదలతో శ్రమిస్తే విజయం వెంటే ఉంటుందన్నారు. ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి వార్షిక పరీక్షలకు ఒక ప్రణాళికను సిద్ధం చేసుకుని ఉన్నత మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ డిఎస్ నందకుమార్, ఎఒ భాస్కర్, హెచ్‌ఎం గాయిత్రి, ఎహెచ్‌ఎంలు విజయేంద్ర, శశికళ, ఉపాధ్యాయులు సతీష్, షేక్ రజాక్, ముత్యాలప్ప, ఫ్రాన్సినా, కిర్తి ప్రియ, భారతి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'పురం' మార్కెట్‌లో చింతపండు వ్యాపారం ప్రారంభం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం నుంచి చింతపండు వ్యాపారాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఇక్బాల్, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మలు పాల్గొని వ్యాపారాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు హిందూపురం వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే చింతపండు ఆసియా ఖండంలో ఉండే అన్ని దేశాలకు ఎగుమతి అవుతుందన్నారు. ఈ సందర్భంగా మండి మర్చంట్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో 1500 మంది రైతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండి మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ పి శ్యాంబాబు, కార్యదర్శి దీపక్, కోశాధికారి శేషు, మల్లికార్జున, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న చైర్‌పర్సన్, ఎమ్మెల్సీ, తదితరులు

పలువురు అధికారులకు ఉత్తమ సేవా పురస్కారం



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డీఎస్పీ భవ్యకిషోర్, కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎస్ఐ నరసింహుడు

పుట్టపర్తి రూరల్ :పుట్టపర్తి రూరల్ సిఐ జయ నాయక్ ఉన్నతాధికారులు చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని గురువారం అందుకున్నారు. ఈ పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్, ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ,అదనపు ఎస్పీ రామకృష్ణప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెరేడ్ గ్రౌండ్లో ప్రశంస పత్రాన్ని అందజేశారు. అవార్డు గ్రహీత జయానాయక్ ప్రజాశక్తితో మాట్లాడుతూ ఈ ప్రశంస పత్రం తన ఉద్యోగ బాధ్యతను మరింత పెంచిందని విధి నిర్వహణలో ప్రజలకు న్యాయం చేస్తామని చెప్పారు.

పరిగి : మండలంలో వివిధ శాఖలో పనిచేస్తున్న ఆరుగురు అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డులు వరించాయి. జిల్లా డివిజన్ స్థాయిలో మండలానికి ఇన్ని అవార్డులు రావడంపై అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఎంఇఒ లక్ష్మీదేవి, కొడిగెనహళ్లి సచివాలయం 3 డిజిటల్ అసిస్టెంట్ ఇమ్రాన్ ఖాన్, కలెక్టర్ బసంత్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ అధికారులుగా పుట్టపర్తిలో అవార్డులు అందుకున్నారు. డివిజన్ స్థాయిలో సబ్ కలెక్టర్ కార్తీక్ చేతుల మీదుగా తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ నరసింహం, మండల సర్వేయర్ సుమిత్ర, కోడిగినహళ్లి వీఆర్వో సుహేబ్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డులు తమలో మరింత బాధ్యత పెంచాలని అవార్డు గ్రహీతలు అన్నారు.

కదిరి టౌన్ : కదిరి డీఎస్పీ భవ్య కిషోర్ ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు . కదిరి డివిజన్లో కేసుల తగ్గింపునకు అలాగే విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తున్నందుకు గాను ఆమెకి ఈ అవార్డు లభించింది. కదిరి డీఎస్పీకి ఆవార్డు రావటం పట్ల సిబ్బంది హర్ష వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. అదేవిధంగా కదిరి ఆర్టీసీ డిపో మేనేజర్ మైనుద్దీన్ ప్రజా రవాణా అధికారి చేతుల మీదుగా ఉత్తమ మేనేజర్‌గా అవార్డు అందుకున్నారు.

హిందూపురం : హిందూపురం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, వాటిని అర్హులకు అందించినందకు గాను కమిషనర్‌కు ఉత్తమ అధికారి అవార్డు దక్కింది. అదే విధంగా టూటౌన్ సిఐ సిఐ వెంకటేశ్వర్లు, ఎంవిఐ రమణ, జిల్లా అసుపత్రి మెడికల్ సుపరిటెండెంట్ డాక్టర్ రోహిల్‌కుమార్‌తో పాటు మరి కొంత మంది అధికారులకు ఉత్తమ అధికారులుగా అవార్డు అందుకున్నారు.

బుక్కపట్నం : బుక్కపట్నం ఎస్ఐ నరసింహుడు ఉత్తమ ఎస్ఐగా అవార్డు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పెరేడ్ గ్రౌండ్‌లో ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్, జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కదిరిలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

హిందూపురంలో వివిధ వేషాధారణలో చిన్నారులు

ధర్మవరం మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ దృశ్యం

నంబుల పూలకుంట : మండలంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఈటె రాము, వైస్ ఎంపిపి కేశవరెడ్డి, ఎంపిడిఒ ఆదినారాయణతో పాటు ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : గణతంత్ర వేడుకలలో భాగంగా మండలంలోని తురకలపట్నం జడ్పీ హైస్కూల్‌లో ఆటల పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదరి సవితమ్మ, యంగ్ స్టార్స్ ఆధ్వర్యంలో ,బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివానంద్, జయంత్, చంద్రశేఖర్, ఉపేంద్ర, ఫణి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవి, ఎంపిడిఒ అంజనప్ప, ఎంఇఒ కృష్ణానాయక్ తదితర అధికారులతో పాటు ఎంపిపి జగన్ మోహన్, వైస్ ఎంపిపి గంగోజమ్మ, భారతి తదితరులు పాల్గొన్నారు,

పుట్టపర్తి రూరల్ : పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్దనున్న పెరేడ్ గ్రౌండ్ (శిరసాని హిల్స్)లో గురువారం 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై శకటాలను ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ప్రదర్శించారు. జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల డివిజన్, మండల అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ పి.బసంత్ కుమార్ ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందు పోలీస్ జాగిలాలతో చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు,ప్రవేట్ పాఠశాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నందు సర్పంచి నాగలక్ష్మి రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

గోరంట్ల: మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్ల జెండాను ఎగురవేశారు.

పుట్టపర్తి రూరల్: శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామకృష్ణప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

పరిగి : మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కొత్తచెరువు :మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు, పాఠశాల విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలో ర్యాలీగా పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని ప్రగతి, గ్లోబల్ జెన్ విద్యాసంస్థల అధినేత యు. శ్రీనివాసులు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద ఎమ్మెల్యే శంకర్ నారాయణ జెండాను ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్లోబల్ జెన్ పాఠశాల లో ఏర్పాటు విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ ఫరూక్, వైస్ చైర్మన్ సునీల్, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడకలు ఘనంగా నిర్వహించారు. పాతచామలపల్లి లో జ్యోతి గ్రామ సమైక్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుక మండలంలో ప్రత్యేకతను చాటుకుంది. సంఘంలోని సభ్యులు సుమారు 100 కు పై బడి మహిళలు అందరు ఏకరూప దుస్తులు ధరించి గ్రామీణ స్థాయిలో జాతీయ జెండాను అవిష్కరించారు.

కదిరి టౌన్ : కదిరి పట్టణంలోని కోర్టు ఆవరణంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు న్యాయవాదులతో కలిసి జెండాను ఎగరవేశారు. కదిరి మున్సిపాలిటీ ఆవరణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే సిద్ధారెడ్డి జెండా ఎగురవేశారు.

హిందూపురం : 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాలు, పాఠశాల, కళాశాలలతో పాటు మదరసాల్లో జరిగాయి. పురపాలక సంఘంలో జరగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, అధికారులు, కౌన్సిలర్లు ఉద్యోగులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ యుగేశ్వరీదేవి, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి గుర్రం వనజ, ఎంపిడిఒ సాయిమనోహర్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఎఒ ఓబిరెడ్డి, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ టీవీ శ్రీహర్ష, భారతి మండల సమాఖ్యలో ఎపిఎం సుదర్శన్‌రాజుతోపాటు అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలు, కార్యాలయాల్లో జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ తహశీల్దార్ హరిప్రసాద్, వైస్ ఎంపిపి గజ్జల వెంగళరెడ్డి, ఎంపిటిసి కోటి సురేష్, కోఆప్షన్ కరీంసాబ్. ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ తిప్పేనాయక్, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ లింగం నిర్మల, కమిషనర్ మల్లికార్జున జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అలాగే వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ సుబ్రమణ్యం, టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ రాజ, ఆర్టీసీ డిపోలో మోతిలాల్‌నాయక్, ప్రభుత్వాస్పత్రిలో సూపరింటెండెంట్ పద్మలత, రైల్వే జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ గోపీకృష్ణ, ఉషోదయ పాఠశాలలో కరస్పాండెంట్ చాంద్‌బాషా, కాకతీయ పాఠశాలలో పౌండర్ మేడాపురం రామిరెడ్డి, కరస్పాండెంట్ నిర్మలా జయచంద్రారెడ్డి జెండాలను ఎగురవేశారు. అలాగే మాలమహానాడు ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎపి మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యకులు, హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త జూటూరు మహేంద్ర, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు కుణుతూరు వెంకటేష్, నాయకులు సీతారాంపల్లి లక్ష్మన్న, గుట్టకిందపల్లి పరశురాముడు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : గణతంత్ర దినోత్సవాన్ని గురువారం మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగేంద్ర, ముదిగుబ్బ పోలీస్‌స్టేషన్‌లో సీఐ కంబగిరి రాముడు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి ఆదినారాయణ యాదవ్, వైసిపి కార్యాలయంలో ఇందుకూరు నారాయణరెడ్డి, స్థానిక సర్పంచి కార్యాలయంలో సర్పంచి లక్ష్మీదేవితో పాటు ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయ్యాల్లో మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు.